

10న సిపి బ్రౌన్ 227వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు 'సి.పి.బ్రౌన్ 227వ జయంతి' వేడుకల్ని ఘనంగా నిర్వహించనున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సి.పి.బ్రౌన్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసిందని తెలిపారు. ప్రత్యేక సాహిత్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం భాషాశాస్త్ర శాఖ విశ్రాంత ఆచార్యులు పరిమి రామ నరసింహం హజరై 'తెలుగు భాష ఔన్నత్యం' అంశంపై ప్రసంగం చేస్తారని తెలిపారు. బ్రౌన్ స్మారక గ్రంథాలయానికి సేవలందించిన, గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరించిన వారిని ప్రత్యేకంగా గౌరవించనున్నామని పేర్కొన్నారు.

ఎవరికీ పట్టని
జిజిహెచ్ అభివృద్ధి

- బస్సులు లేక రోగుల పాట్లు
- వర్షపు, మురుగునీటి గుంతల మధ్య సూపర్ స్పెషాలిటీ
- ట్రామాకేర్ లేక ప్రమాద బాధితుల ప్రాణాలు గాల్లోకి
- నర్సింగ్ సేవలు, నిధుల కొరత
- నేడు జిల్లా సర్వజన ఆస్పత్రి అభివృద్ధి సమావేశం



జిల్లా సర్వజన ఆస్పత్రి అభివృద్ధి ఎవరికీ పట్టడం లేదు. ఆర్నెళ్ల కిందటి నుంచి జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకత్వాలకు జిల్లా సర్వజనాస్పత్రి అభివృద్ధి నిమిత్తం సమావేశమైన దాఖలాలు లేకపోవడమే తార్కాణం. జిజిహెచ్ ఆవరణంలోని జిజిహెచ్, జిఎంసి, సూపర్, మెంటల్, కేన్సర్ విభాగాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిస్తే...ఆర్‌టిసి బస్సు సేవల దగ్గర నుంచి పెయిడ్ రూములు, సులభ్ కాంప్లెక్స్‌లు, క్వార్టర్ల ఆధునికీకరణ, వైట్‌వాష్, అంతర్గత రహదారులు, విద్యుత్ దీపాల సదుపాయాలు, డిపార్టుమెంట్ల వారీగా ఆధునిక యంత్రాలు ఏర్పాటు, సూపర్ స్పెషాలిటీ, మెంటల్ క్యాన్సర్ కేర్ విభాగాలకు వైద్యనిపుణులు, నర్సింగ్‌సేవల కొరత, నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. తెల్ల కాగితాల దగ్గర నుంచి ప్రపంచ మానసిక, కేన్సర్ వంటి వారోత్సవాల నిర్వహణ ఖర్చుల వరకు జిఎంసి, జిజిహెచ్ విభాగాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి దాపురించిన వైనంపై కథనం..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

2006లో జిజిహెచ్ ఏర్పాటు చేసినప్పుడు ఆర్‌టిసి రాకపోకలు సాగించేది. అనంతరం కార్పొరేట్ కంపెనీల సహాయంతో రెండు మినీ వ్యానులు ఉచితంగా రాకపోకలు సాగించేవి. మూడేళ్ల అనంతరం వ్యాన్లు మరమ్మతులకు గురవడంతో ఉచిత రవాణా నిలిచిపోయింది. ఫలితంగా కడప నగర శివారులో ఉండే జిజిహెచ్ ఆస్పత్రికి రావడానికి ఆటోల ద్వారా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ప్రతి రోజూ జిజిహెచ్ ఆస్పత్రికి కడప, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి సుమారు 1200 నుంచి 1600 మంది రోగులు వస్తున్నారు. సూపర్‌స్పెషాలిటీ 150 మంది రోగులు, మెంటల్ 65 మంది మంది రోగులు, కేన్సర్ కేర్ విభాగానికి 40 మంది రోగులు వెరసి మొత్తం 1,860 మంది రాకపోకలు సాగిస్తున్నారు. వీరికి అదనంగా కుటుంబీకులు అదనం. ఇంతటి స్థాయిలో రాకపోకలు సాగిస్తున్న రోగులకు ఆర్‌టిసి, ఉచిత సేవలు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. పెయిడ్ రూముల సమస్య తెరపైకి వచ్చింది. మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులోని నిందితులకు పెయిడ్ రూముల కేటాయింపు వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే.

వాష్ రూములకు వర్రీనే

జిజిహెచ్ రోగులు వాష్ రూములకు వెళ్లడానికి జంకుతున్న పరిస్థితి కనిపిస్తోంది. జిజిహెచ్ పరిసర ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్స్‌లు లేకపోవడంతో బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన, ఉమ్మి వేయడం వంటి పరిస్థితులు నెలకొనడం పరిపాటిగా మారింది. జిజిహెచ్, జిఎంసి కళాశాల పరిధిలోని 70 క్వార్టర్ల ఆధునికీకరణ చర్చనీయాంశంగా మారింది. సూపర్‌స్పెషాలిటీ, కేన్సర్, మెంటల్ నూతన విభాగాల తరహాలో పాతబడిన జిజిహెచ్, జిఎంసి భవనాలకు రంగులు వేయడంలో మీనమేషాలు లెక్కించడం విమర్శలకు దారితీస్తోంది.

నర్సింగ్ సేవల కొరతలో సూపర్

జిజిహెచ్, సూపర్‌స్పెషాలిటీ, మెంటల్, కేన్సర్‌కేర్ విభాగాలకు వైద్యుల కొరత, నర్సింగ్ సేవల కొతరను ఎదుర్కొంటున్నాయి. సూపర్ స్పెషాలిటీ స్టాఫ్‌నర్సులు, నర్సుల కొరతను ఎదుర్కొంటోంది. సూపర్‌స్పెషాలిటీ విభాగం నిర్వహణాపరమైన ఇబ్బందులను సైతం అధిగమించడానికి నిరుపయోగంగా మారిన స్వీపర్లను బదిలీ చేయడంలో జిఎంసి మీనమేషాలు లెక్కిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. గత సర్కారు హయాంలో సమకూరిన ఆధునిక యంత్రాలు ఏర్పాటు, ఆపరేటింగ్ సమస్యలు ముప్పిరిగొనడం ఆందోళన కలిగిస్తోంది.

ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుపై చర్చించేనా!

నంద్యాల జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి తిరుపతి జిల్లా సరిహద్దు ప్రాంతాల వరకు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు ఆధునిక వైద్య చికిత్స అందించడానికి తీవ్రఇబ్బందులు ఎదుర్కొనడం తెలిసిందే. ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన పలువురు తిరుపతి స్విమ్స్, ఇతర ఆస్పత్రులకు చేరుకునేలోపు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి నెలకొంది. ప్రాణాపాయ పరిస్థితులను అధిగ మించడానికి జిజిహెచ్‌లో ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే వాదన పెద్దఎత్తున వినిపిస్తోంది. రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖా మంత్రి జిల్లాకు చెందిన వారు కావడంతో జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకత్వం స్పందించి ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

కొనసాగుతున్న సౌత్‌జోన్ క్రికెట్ పోటీలు



తలపడుతున్న నెల్లూరు, చిత్తూరు జట్లు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎసిఎ సౌత్‌జోన్ అండర్ - 14 మల్టీ డే మెన్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నెల్లూరు, చిత్తూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన చిత్తూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి మొదటి ఇన్నింగ్స్‌లో 51.4 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టానికి 184 పరుగులు చేసింది. ఆ జట్టులోని కిన్ను కిషన్ 77, సమీర్ 26 (నాటౌట్) పరుగులు చేశారు. చిత్తూరు దట్టులోని రక్షణ సాయి మూడు వికెట్లు తీసుకున్నాడు.

కెఒఆర్ఎం క్రికెట్ మైదా నంలో ప్రారంభమైన వేరొక మ్యాచ్‌లో కర్నూలు, అనంతపురం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన అనంత పురం జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి రోజు ఆట ముగిసే సమ యానికి మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టు 45.0 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆ జట్టులోని ముఖేష్ మోక్షజ్ఞ తేజ్ 102 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హేమచంద్ర 59 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. కర్నూలు జట్టులోని హేమంత్ రెండు, చేతన్ సాయి ఒక వికెట్ తీసుకున్నారు.

విద్యా విప్లవానికి మార్గదర్శి కందుల శివానందరెడ్డి

- ఏటా రూ.10 లక్షల స్కాలర్‌షిప్‌లు
- 45 ఏళ్ల విద్యా వారసత్వానికి ఘన నివాళులు



రక్తదానం చేస్తున్న కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యా, సేవ ద్వారా వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మదీఎన్నత వ్యక్తి కందుల శివానందరెడ్డి అని, విద్యా రంగంలో ఆయన వేసిన పునాదులు నేటికీ వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత, సమాజానికి దిశానిర్దేశం అందిస్తున్నాయని కళాశాల ఎమ్‌డి డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శివానందరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా కడపలోని కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా స్మారక కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, అభిమానులు కందుల ఘాట్ వద్ద పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ అందరి మనసుల్లో నిలిచిన మహానుభావుడు కందుల శివానంద రెడ్డి అన్నారు. 45 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులను ఇంజినీర్లుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. వారిలో అనేక మంది నేడు దేశ, విదేశాల్లో విశిష్ట స్థానం సంపాదించారని తెలిపారు.



శివానందరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు, ప్రిన్సిపల్, అధ్యాపకులు

విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి సందర్భంగా రూ.10 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని చెప్పారు. పేద విద్యార్థులకు లక్షల రూపాయల ఫ్రీషిప్‌లు మంజూరు చేస్తూ , అర్హులైన విద్యార్థులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన స్మార్కర్థం కందుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రిమ్స్ ఆసుపత్రిలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిరంతర అన్నదానం కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 50 వేల మందికి పైగా ఆహారం అందించామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ టి. నాగేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఆయన కేవలం విద్యా దాత మాత్రమే కాదు, సమాజానికి దారి చూపిన మార్గదర్శి అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తున్న వారి వారసులు చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ చంద్ర ఓబుల్‌రెడ్డి అని ప్రశంసించారు. అనంతరం కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, ఐ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు రెండు వందల మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. 2024 సంవత్సరంలో టాప్ ర్యాంక్‌లు, ఇఎపి సెట్ ద్వారా ర్యాంక్ సాధించిన వారికి, 2022, 2023, 2024 విద్యా సంవత్సరానికి మొదటి స్థానం లో నిలిచిన కెఎస్ఆర్ ఎంసెట్ లో ర్యాంకు సాధించిన వారికినగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, చైర్మన్ కందుల మదన్‌మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

వైభవంగా ఆస్థాన ఏ మురాదియ దర్గా ఉరుసు ఉత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని మురాదియ నగర్‌లో వెలసిన చారిత్రాత్మకమైన ఆస్థాన ఏ మురాదియ దర్గా 137వ ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా మొహమ్మద్ జమాలుల్లా బాష దర్గాలో ఫాతెహా చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..
పరిహారం చెల్లించండి సారూ..!

- కలెక్టర్, ఎమ్మెల్యేను వేడుకున్న గండికోట ముంపువాసులు

ప్రజాశక్తి - ముద్దనూరు

గండికోట జలాశయం వెనుక జలాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమ వెంటనే పునరావాసం కల్పించి పరిహారం చెల్లించాలని ముద్దనూరు మండల పరిధిలోని గండికోట నిర్వాసిత గ్రామాలైన శెట్టివారిపల్లె, కోడిగాండ్లపల్లె ప్రజలు కలెక్టర్ శ్రీధర్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని కోరారు. మంగళవారం కలెక్టర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే, నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి గ్రామాల్లో పర్యటించారు. గండికోట రిజర్వాయర్‌లోకి పెన్నానీరు వచ్చే టన్నెల్ ద్వారాన్ని పరిశీలించారు. వెనుక జలాలు గ్రామాలను చుట్టు ముట్టడంతో వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు వారి దృష్టికి తీసుకెళ్లారు. గండికోట జలాలు గ్రామాలను చుట్టూ ముట్టాయని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. గండికోట ముంపు గ్రామాల బాధితులకు పరిహారం అందలేదని నిర్వాసిత గ్రామస్తులు కలెక్టర్ విన్నవించారు. గ్రామంలోఓని ప్రజల వినులను కలెక్టర్ స్వీకరించారు. ముందుగా కొండాపురం మంలం తాళ్లప్రొద్దుటూరులో ఆర్‌అండ్‌ఆర్ కాలనీని పరిశీలించారు. కాలనీలో మరో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసి 80 సెంట్ల ఖాళీ స్థలంలో నిర్వాసిత కుటుంబాలకు ఇళ్లను కేటాయంచాలని గ్రామస్తులు, స్థానిక నాయకులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తరువాత గండికోట ప్రాజెక్టు, రిజర్వాయర్‌ను పరిశీలించి నీటి మట్టం, ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిఎన్ఎస్ఎస్ ఎస్ఇ చిన్న కొండారెడ్డి, ఆర్‌డిఒ సాయిశ్రీ, అధికారులు, కూటమి నాయకులు జగదీష్ కుమార్‌రెడ్డి, చంద్రఓబులరెడ్డి, లక్ష్మి నారాయణ, కేశవరెడ్డి, చంద్ర శేఖర్ నాయుడు, రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టర్, ఎమ్మెల్యే, భూపేష్‌రెడ్డికి సమస్యలు విన్నవిస్తున్న ముంపువాసులు



లారీలో తరలిస్తున్న మెడికల్ కశాలలోని సామగ్రి

పులివెందుల మెడికల్ కళాశాల సామగ్రి తరలింపు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

స్థానిక మెడికల్ కళాశాలలోని విలువైన సామగ్రిని గుంటూరు మెడికల్ కళాశాలకు తరలించారు. మంగళవారం పట్టణంలోని మెడికల్ కళాశాలలోని మంచాలు, పరుపులతోపాటు వివిధ రకాల వైద్య సామగిని తరలించారు. గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలను ప్రారంభించే సమయంలో అవసరమైన పరికరాలను సమకూర్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ కళాశాల మంజూరైన 50 సీట్లు వెనక్కి పోవడంతో ప్రారంభం కాలేదు. ఇటీవల కాలంలో పిపిపి విధానం అమలు చేయడంతో కళాశాలలో ఉన్న సామగ్రిని రాష్ట్రంలోని వివిధ మెడికల్ కళాశాలలకు తరలించాలని ఉత్తర్వులు వచ్చాయి. అందులో భాగంగా గుంటూరు కళాశాలకు కొంత సామగ్రిని తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పులివెందులలోని పలు పరికరాలను గుంటూరు మెడికల్ కళాశాలకు తరలిస్తున్నామన్నారు.



నినాదాలు చేస్తున్న ఆశావర్కర్లు, సిఐటియు నాయకులు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కలసపాడు

ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. బైవర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సి ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పనిభారం అధికమైందని పేర్కొన్నారు. నిత్యం 24 రిజస్టర్లతో సతమతమవుతున్న ఆశాలకు మరింత పనిభారం పెంచడం అన్యాయమన్నారు. టిబి, కేన్సర్, దగ్గు, జలుబు, హెచ్ఐవి, పరీక్షలు వంటి పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. టిబి గల్ల పరీక్షను ఆశా వర్కర్లచే చేఇయండం దుర్మార్గమని వాపోయారు. నెల రోజుల్లో ఒక్క రోజు కూడా వారికి సెలవు లేదని, ఒక వేళ తీసుకుంటే వేతనం కట్ చేస్తున్నారని తెలిపారు. ఎఎన్ఎంలు ఆశా వర్కర్లపై ఒత్తిడి తీసుకురావడం దారుణమన్నారు. గతంలో క్షయ వ్యాధి సర్వే చేశారని, వారి ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని వాపోయారు. ఆశా వర్కర్ల మండల కార్యదర్శి రాజీ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు విజయమ్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు మెడికల్ సెలువులు కల్పించి, వారికి రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. పింఛను, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యకం కల్పించాలని డిమాండ్ చేశారు. విశాఖ పట్నంల డిసెంబర్ 31 నుంచి నిర్వహించే18వ సిఐటియు అఖిల భారత మహాసభలకు ఆశా వర్కర్లు కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహబూబ్ జానీ, చౌదమ్మ, సుమతి, లక్ష్మీదేవి, పద్మావతి, ప్రమీల, రోశమ్మ, ప్రభావతి, సునీత, శిరీషమ్మ, బాలగురమ్మ, మాబున్నీ పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవాలను వేడుకగా నిర్వహించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి ఆదేశించారు. మంగళవారం ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులు, దర్గా కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉరుసు మహోత్సవం నేపథ్యంలో నిర్వహణ, భద్రత, ప్రజా సౌకర్యాలు పకడ్బందీగా ఉండాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని చెప్పారు. మున్సిపల్ అదనపు కమిషనర్ రాకేష్ చంద్రముకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, టిడిపి నగర అధ్యక్షులు మన్సూర్ అలీఖాన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రాచపూడి నాగభూషణం జయంతి

ప్రజాశక్తి - గోపవరం

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీ.శే. మాజీ జడ్‌పిటిసి, ప్రముఖ పారిశ్రామికవేత్త రాచపూడి నాగభూ షణం జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సుభాష్‌రెడ్డి, సుబ్బారావు, పుల్లారెడ్డి, విజయ్ భాస్కర్, సుబ్బమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి - కడప

మానసిక వ్యాధులతో బాధపడే ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి ఎస్. బాబా ఫకృద్దీన్ అధికారులకు సూచించారు. మంగళవారం కడప పురుషుల, ప్రత్యేక మహిళా కారాగారాలను, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అనంతరం జైలు పరిసరాలను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇచ్చారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. లీగల్ ఎయిట్ బాక్సులను పరిశీలించారు. .జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, మానసిక వ్యాధులతో బాధపడే ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సకాలంలో మందులను వాడాలని తెలియజేశారు. కార్యక్రమంలో పురుషుల, ప్రత్యేక మహిళ కారాగారాల సూపరింటెండెంట్‌లు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : జిల్లా వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ, ఇతర కార్మికులకు ఐదు నెలలగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బం దులు గురవుతున్నారని, తక్షణమే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఆప్కాస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి, పవన్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఏజెన్సీ వారు కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ఆలస్యం చేయడం సరి కాదని పేర్కొన్నారు. ఏజెన్సీ పరిధిలో నడుస్తున్న సేవా సుప్రీం యాజమాన్యం వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేసి, కార్మికుల కుటుంబాలను అతలాకుతలం చేయడం దారుణమని తెలిపారు. కొత్త అగ్రిమెంట్ ప్రకారం రూ.18,600 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7 వేల నుంచి 8 వేలు మాత్రమే ఇవ్వడంలో అంతర్యం ఏమిటని పేర్కొన్నారు. కార్మికుల శ్రమను కొల్లగొట్టి, కార్మికులకు ఇవ్వాల్సినటువంటి వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని తెలిపారు. ఇలాంటి సేవా సుప్రీం ఏజెన్సీని బ్లాక్ లీస్టులో పెట్టి, తక్షణమే పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఇందులో పనిచేస్తున్న శానిటేషన్, ఇతర కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. దీని పైన విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే, వేతనాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలిపారు.

మాజీ డిప్యూటీ సిఎం వ్యాఖ్యలు సమంజసం కాదు

ప్రజాశక్తి - కడప అర్బన్



మాట్లాడుతున్న కార్పొరేటర్ చల్లా స్వప్న

మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని 42వ డివిజన్ కార్పొరేటర్ చల్లా స్వప్న అన్నారు. మంగళవారం ఆమె స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా కార్పొరేటర్‌ను కాలర్ పట్టుకుని నిలదీయండి అని వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక అక్కసు వెళ్లగకుతున్నారని విమర్శించారు. మహిళల పట్ల గౌరవంగా ఉండాలన్న విషయాన్ని గ్రహించాలని హితువు పలికారు. వైసిపి ప్రజాప్రతినిధుల మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని పేర్కొన్నారు. ఆయన సోదరుడు అహమద్ బాషా మహిళలను కించపరచడం వల్ల ఏ స్థాయికి మీ పార్టీ వెళ్లిందో గుర్తుంచుకోవాలని చెప్పారు. 42వ డివిజన్‌ను దత్తకు తీసుకుంటా అన్నారని, కనీసం ఒక్క అభివృద్ధి పనైనా చేశారా అని ప్రశ్నించారు. 20 సంవత్సరాలుగా తమ కుటుంబం రాజకీయాల్లో ఉందని తెలిపారు. బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సమావేశంలో చల్ల రాజశేఖర్, శిరీష, మహిళలు పాల్గొన్నారు.

ఆదర్శ పంచాయతీగా రాజుపాలెం

ప్రజాశక్తి - గోపవరం

బద్వేల్ మండల లోని రాజుపాలెం ఆదర్శ పంచాయతీగా ఎంపికైంది. ఈ సందర్భంగా మంగళవారం మండల అభివృద్ధి అధికారి డి. మల్లేశ్వరి పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదర్శ గ్రామ పంచాయతీగా గుర్తింపు పొందిన రాజుపాలెం మరింత అభివృద్ధి సాధించేందుకు అన్ని రంగాల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పంచాయతీ కార్యకలాపాలు సాగాలని సూచించారు. చెత్త నుంచి పంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా వెస్ట్ టు వెల్త్ కేంద్రాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కేంద్రం భవిష్యత్తులో స్థానిక శిక్షణ కేంద్రంగా మారబోతోందని తెలిపారు. గ్రామంలో విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, ఉపాధి హామీ పనులు, చెట్ల పంపకం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో చర్చించారు. కార్యక్రమంలో రాజుపాలెం సర్పంచ్, ఎంపిటిసి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ



ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న రైతులు

రైతులకు ఇబ్బందుల్లేకుండా బ్రిడ్జి నిర్మించాలి

ప్రజాశక్తి - చాపాడు

బెంగళూరు-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలో మండల పరిధిలోని కేతవరం గ్రామం వద్ద రైతులు పంట పొలాలకు వెళ్లే రహదారిలో బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. మంగళవారం కడపలోని నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్‌ను గ్రామస్తులు కలిసి సమస్యను విన్నవించారు. కేతవరం నుండి అల్లాడుపల్లె వరకు పంట పొలాలలో వెళ్లే రహదారి అందుబాటులో ఉందన్నారు. అయితే ప్రస్తుతం హైవే నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంతంలో చిన్న కల్వర్టును మాత్రమే ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. రైతులకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ వెళ్లేందుకు వీలుగా 20 అడుగుల వెడల్పు, 16 అడుగుల ఎత్తుతో బ్రిడ్జిని నిర్మించాలన్నారు. రైతుల విన్నపం మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, నారపరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ ఉన్నతంగా రాణించాలి

ప్రజాశక్తి - ఖాజీపేట


విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటుకోవాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ సిడిపిఒ శ్రీదేవి తెలిపారు. మంగళవారం జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వివిధ రకాల ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. విజేతలకు ఎంఇఒ నాగ స్వర్ణలత బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి

- వైసిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా గురుమూర్తి యాదవ్

ప్రజాశక్తి - జమ్మలమడుగు


వైసిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆ పార్టీ రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా జి. గురుమూర్తి యాదవ్ పేర్కొన్నారు. వైసిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా గురుమూర్తి యాదవ్‌ను నియమించినట్లు మంగళవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా గురు మూర్తి యాదవ్ మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా పదవి ఉత్తర్వులను తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పులివెందులలో ఎంపీని ఆయన నివాసంలో మర్యాద పూర్వకముగా కలిశానని తెలిపారు. తనకు పదవి రావడానికి కారణమైన వైఎస్ అవినాష్‌రెడ్డికి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డికి, వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని గురుమూర్తి ఘనంగా సన్మానించారు.



ఎంపీ చేతుల మీదుగా ఉత్తర్వులు తీసుకుంటున్న గురుమూర్తి యాదవ్

వైసిపి రాష్ట్ర మైనార్టీ విభాగ సంయుక్త కార్యదర్శిగా మహబూబ్ బాషా

చాపాడు : వైసిపి రాష్ట్ర మైనార్టీ విభాగ సంయుక్త కార్యదర్శిగా మండల పరిధిలోని ఖాదరపల్లి గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాషా (బొలెరో బాషా)ను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన జారీ చేసింది. వైసిపి ఏర్పడి నప్పటి నుంచి బాషా క్రియా శీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనకు ఈ పదవి ఇచ్చినట్లు బాషా తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాన న్నారు. మైనార్టీల సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. ఈ సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో మహబూబ్ బాషా (ఫైల్‌ఫోటో)



వడ్డిస్తున్న కడియాల లక్ష్మీనారాయణ

అయ్యప్పస్వాములకు అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక మిట్ట మల్లేశ్వరస్వామి దేవస్థానంలో వైసిపి, బలిజ సంఘం నాయకుడు కడియాల లక్ష్మీనారాయణ, సోదరుడు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు మంగళవారం అయ్యప్ప మాలధారులకు పెద్ద ఎత్తున భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు వెంకటసుబ్బయ్య, సాయిరమ్మ ఏజెన్సీస్ ప్రొప్రయిటర్ కొంగనపల్లి మురళి, ఆంజనేయులు, ప్రదీప్ పాల్గొన్నారు.

హీరో కృష్ణ విగ్రహం తొలగింపు హేయమైన చర్య

ప్రజాశక్తి - దువ్వూరు

విశాఖపట్నం జగదాంబ సెంటర్‌లో సినీ హీరో సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహం తొలగించడం హేయమైన చర్య అని పాశం బిల్డర్స్ అధినేత పాశం లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. ఆ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ విగ్రహం తొలగించడంపై తీవ్ర ఆవేదన చెందారు. కృష్ణ సినీ పరిశ్రమకు, పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు చేసిన సేవ ఎనలేనిదన్నారు.ఎందరో కళాకారులకు బతుకుతెరువు చూపించిన మహామనిషికి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత స్థానిక కూటమి నాయకులపై ఉందన్నారు. రాజకీయాలకతీతంగా మహనీయులను గౌరవించుకోవడం బాధ్యతగా ప్రజలు గుర్తించాలని కోరారు. లక్షలాది అభిమానుల ఆవేదనను అర్థం చేసుకొని ప్రవర్తించాలని స్థానిక కూటమి నాయకులను కోరారు. ఈ సందర్భంగా పలువురు కృష్ణ అభిమానులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

ఎరువుల వినియోగాన్ని తగ్గించండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని వ్యవసాయాధికారులు సూచించారు. ఎంపిడిఒ సభా భవనం కార్యాలయంలో మంగళవారం ఎరువుల విక్రయదారులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి అవగాహన కల్పించారు. భూమాత సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎరువుల వినియోగంపై ఎఒ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా మానవాళి మనుగడకే ముప్పు ఏర్పడుతుందన్నారు. శాస్త్రవేత్తలు నిర్దేశించిన మోతాదుకు సరిపడ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని ఎరువుల విక్రయ దారులకు సూచించారు. మోతాదుకు సరిపడ ఎరువులు మాత్రమే అందజేయాలని ఆదేశించారు. పులివెందుల వ్యవసాయ ఎడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భూమాత రక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఎరువుల వినియోగాన్ని, అవసరమైన మేరకు మాత్రమే ప్రోత్సహించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల యాజమాన్య పద్ధతులు, ఆచరించవలసిన విషయాలను వివరించారు. కార్యక్రమంలో లింగాల ఎఒ రమేష్ పాల్గొన్నారు.

చాపాడు (మైదుకూరు) : విచక్షణారహితంగా ఎరువులు వాడకం మానవాళి మనుగడకే ముప్పు అని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.కృష్ణమూర్తి తెలిపారు. ఎరువుల వినియోగంపై వ్యవసాయ అధికారి కార్యాలయ ఆవరణలో భూమాత సంరక్షణలో భాగంగా ఎఒ ఇ.బాలగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సరస్వతీపేటలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ల్యాబ్ ఎఒ సంతోషిణి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎరువుల వికయదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ ఎడి ప్రభాకర్ రెడ్డి

దేశాభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం



సైన్స్ టాలెంట్ టెస్టులో డిఎస్‌పి భావన, జెవివి నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మనిషి విజయంలో, దేశ అభివృద్ధిలో సైన్స్ కీలకపాత్ర పోషిస్తుందని డిఎస్‌పి భావన తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి మండల స్థాయి సమావేశం మంగళవారం స్థానిక గోల్డెన్ పార్కులో నిర్వహించారు. డిఎస్‌పి చేతుల మీదుగా ప్రశ్నాపత్రాలు ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ సైన్స్ ఆధారంగా ప్రజల జీవనం ఉండాలని తెలిపారు. జెవివి నాయకులు డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ దొంగ బాబాలను ప్రజలు నమ్మి మోసపోకూడదని తెలిపారు. శాస్త్రీయ ఆలోచనలను విద్యార్థులందరూ అనుసరించాలన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం జెవివి ప్రధాన లక్ష్యమన్నారు. చెకుముకి సంబరాలలో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు డాక్టర్ సూర్య నారాయణరెడ్డి, సునీత, రాజశేఖర్, మురళి గుప్తా, రాజేష్, రాజ్యలక్ష్మి, గోపీనాథ్‌రెడ్డి, రవిబాబు, దేవమణి, సుందరమ్మ, శిరీష, వెంకట్, భాస్కర్‌రెడ్డి, ఉత్తమ్‌రెడ్డి, దేవానంద్ పాల్గొన్నారు. **దువ్వూరు :** చెకుముకి మండల స్థాయి సైన్స్ పోటీ పరీక్షల్లో గుడిపాడులోని శ్రీశంకరాచార్య హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీ పరీక్షను పుల్లారెడ్డిపేటలోని శ్రీలక్ష్మీశ్రీనివాస జూనియర్ కళాశాలలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులను ఎస్ఎల్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిన్న దుర్గన్న మెమోంటోలు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మూల రామ్మోహన్‌రెడ్డి, హెడ్ మాస్టర్ బడుగు ప్రతాప్ యాదవ్ పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** చెకుముకి సంబరాల్లో భాగంగా పులివెందుల మండల స్థాయి పోటీ పరీక్ష స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన పాఠశాలలకు జ్ఞాపికలు, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎస్.రామానాయుడు, పాఠశాల బాధ్య ప్రధానోపాధ్యాయులు వీరలక్షుమ్మ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **తొండూరు :** మండల స్థాయి చెకుముకి పరీక్షల్లో తొండూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని ప్రధానో పాధ్యాయుడు కెవి సుబ్బారెడ్డి తెలిపారు. మెమోంటోలు ప్రశంసాపత్రాలు జెవివి మండల కన్వీనర్ సివి సతీష్, కార్యదర్శి ఎంవి రమణ అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొన్నతోట గంగాధర్‌రెడ్డి, ఇనగలూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్‌రెడ్డి, ప్రదీప్, శరణ్, పద్మావతి పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** జెవివి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పోటీలో రావులకొలను మొదటి స్థానం, రెండవ స్థానంలో హిమకుంట్ల, మూడో స్థానంలో సింహాద్రిపురం నిలిచాయి. విద్యార్థులను జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా గౌరవ సలహాదారులు గంగాధర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం సతీష్ కన్నబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **వేంపల్లె :** సైన్స్ పట్ల విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని ఎంఇఒ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, జెవివి జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు, మండల కార్యదర్శి కేశవులు విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

లింగాల : జిల్లా పరిషత్ హైస్కూలులో మండలస్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగ్గురు విద్యార్థులు టాపర్స్‌గా నిలిచారు. వీరిని ఎంఇఒలు విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య అభినందిస్తూ మెడల్, మెమొంటో అందజేశారు **చక్రాయపేట :** చెకుముకి పోటీల్లో మండలస్థాయి విజేతలకు బహుమతులు పంపిణీ చేసినట్లు జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మహాదేవపల్లె గెలుపొందినట్లు తెలిపారు. వారికి బహుమతులు అందజేశారు. **ఖాజీపేట :** మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీల్లో రెయిన్బో పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. ఎంఇఒ నాగస్వర్ణలత విద్యార్థులకు బహుమతులను అందజేశారు. జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తవ్వా సుధాకర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. **కమలాపురం:** మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షను మండల రిసోర్స్ సెంటర్‌లో ఎంఇఒ సుభాషిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ టాలెంట్ పరీక్షల వల్ల విద్యార్థులలో సైన్స్‌పై అవగాహనను పెంచడం, వారి శాస్త్రీయ నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడానికి ఉపయోగపడతాయని తెలిపారు. పరీక్షను జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆర్.శ్రీనివాసుల రెడ్డి, నాగమునయ్య , అరుణ, సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించారు. **కలసపాడు :** మండలంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించి మండల టాపర్స్‌గా నిలిచారు. వారికి సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, చిత్త, రాజశేఖర్‌రెడ్డి, ప్రభావతి పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో రెండు షాపులు దగ్ధం : రూ.15 లక్షలు నష్టం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల బైపాస్ రోడ్డు చవ్వా సుధాకర్‌రెడ్డి కాలనీ ఎదురుగా మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సాయిరాం ఫర్నీచర్ ఏజెన్సీ, భారత్ ఆగ్రో ఏజెన్సీ షాపులు దగ్ధమయ్యాయి. సాయిరాం ఫర్నీచర్ ఏజెన్సీ యజమాని నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఉదయం షాపు తెరిచేం దుకురాగా పొగలు వస్తుండడం గమనించానని, షాపు పూర్తిగా తెరిచే సరికి ఫర్నీచర్ పూర్తిగా కాలిపోయిందన్నారు. వెంటనే అక్కడున్న వారు అగ్ని మాపక కేంద్రానికి ఫోన్ చేశారు. సిబ్బంది మంటలను ఆర్పే సరికి పూర్తి నష్టం జరిగిందని, దాదాపు రూ.9లక్షలు నష్టపోయానని ఫర్నీచర్ యజ మాని నాగేంద్రప్రసాద్ వాపోయాడు. పక్కనే ఉన్న భారత్ ఆగ్రో ఏజెన్సీ షాపు దెబ్బతింది. కొన్ని రోజుల క్రితమే ఆ యజమాని సాకే నాగేంద్ర కూడా ఇటీవలే అక్కడ షాపు ఏర్పాటు చేశాడు. రెండు షాపుల్లో రూ.15లక్షలు నష్ట పోయినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



పూర్తిగా కాలిపోయిన ఫర్నీచర్ (ఇన్‌సెట్) ప్రభుత్వం ఆదుకోవాలంటున్న యజమాని నాగేంద్రప్రసాద్

పరిధి దాటి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పరిధి దాటి వైద్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్, ఆర్డీవో చిన్నయ్య హెచ్చరించారు. పులివెందుల డివిజన్ పరిధిలోని ఆర్ఎంపిలకు పులివెందుల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధ్యర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల పరిధిలోని ఆర్.ఎంపిందరూ తమ పరిధికి మించి వైద్యం చేయరాదని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే తమ క్లీనిక్‌లు నడుపుకోవాలని సూచించారు. ఇంజక్షన్, వేయరాదన్నారు. ఐవి ఫ్లూయిడ్స్ పెట్టారదని తెలిపారు. యాంటిబయోటిక్స్ ఇవ్వరాదన్నారు. ఆర్ఎంపికి పేరు ముందు డాక్టర్ అని పెట్టావద్దని ఆదేశించారు. ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. కార్యక్రమంలో డెమో భారతి, ఆరోగ్యా విద్య విస్తర ణాధికారి రమణమ్మ, పులి వెందుల సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, రూరల్ సీఐ వెంకటరమణ, సీని యర్ అసిస్టెంట్ నరేష్, ఆర్ఎంలు పాల్గొ న్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ చిన్నయ్య

నేటి సమాజానికి యోగా అవసరం

- రిటైర్డ్ లెక్చరర్ రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

యోగా అనేది నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి చాలా అవసరమని రిటైర్డ్ లెక్చరర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు రోజు మంగళవారం యోగా ప్రాముఖ్యతపై తగేండుపల్లె గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మనసు, ఆత్మ, దేహం ఐక్యమవుతాయన్నారు. అనంతరం 6 రకాల ఆసనాలను వేసి విద్యార్థులతో సాధన చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.నాగేంద్ర మాట్లాడుతూ సమాజ సేవ అనేది దేవుడిచ్చిన వరమన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల అవగాహన కలిగి, మంచి నాయకులుగా ఎదగాలని అభిలాషించారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, హెడ్ టీచర్ షమీనా భాను, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్, అధ్యాపకులు రాఘవరెడ్డి, విజయలక్ష్మి, వాలంటీర్లు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న బీటెక్ రవి, పోరెడ్డి, గడ్డం అమర్

పులివెందుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మంగళవారం టిడిపి నాయకులు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవి, తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి, సింహాద్రిపురం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ శగడ్డం అమర్నాథ్ యాదవ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పులివెందుల మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డుకు నూతన గేట్ నిర్మాణం, రైతులకు, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు, జాతీయ వ్యవసాయ మార్కెట్ ఇ-నామ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం వంటి వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

రాజధాని పేరుతో అప్పులు చేయడం భావ్యమా? : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

రాజధాని నిర్మాణం పేరుతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా అని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విభజన చట్టంలో సెక్షన్ 94, సబ్ సెక్షన్ 3 ప్రకారం రాజధానిలో రాజ్‌భవన్, హైకోర్టు, సచివాలయం, శాసనసభ భవనం, శాసనమండలి భవనం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ రూపంలో ఆర్థికసాయం చేయాలని స్పష్టంగా ఉందన్నారు. 11ఏళ్లల్లో మోడీ ప్రభుత్వం పిల్లికి భిక్షం వేసినట్లు కేవలం రూ.1,500 కోట్ల మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్రం నుండి గ్రాంట్ రూపంలో నిధులు తెప్పించడంలో చంద్రబాబు ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. రాజధాని నిర్మాణం కోసం ఇప్పటికే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.31 వేల కోట్ల అప్పు చేసిందన్నారు. ఇందులో ప్రపంచ బ్యాంకు నుండి రూ.7,500 కోట్లు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి రూ.7,500 కోట్లు, హడ్కో నుండి రూ.11 వేల కోట్ల, జర్మనీకి చెందిన కెఎఫ్‌వై బ్యాంకు నుండి రూ,5000 కోట్లు అప్పు చేసిందన్నారు. ఇది చాలక మరో రూ.32,500 కోట్లు అప్పు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ హరీష్

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలను అందివ్వాలని జనసేన పులివెందుల సమన్వయకర్త డాక్టర్ హరీష్ సూచించారు. మంగళవారం వేంపల్లెలో 1వ సచివాలయాలన్ని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జనసేన నేతలు సందర్శించారు. నిరంతరం ప్రజలకు సేవలు చేసే గ్రామ సచివాలయం పరిశుభ్రతగా ఉండాలన్నారు. 11 మంది పని చేస్తున్న గ్రామ సచివాలయం వీధి కుక్కలు ఆవాసంగా చేసుకోవడం దురదృష్టకరమని తెలిపారు. పరిశుభ్రత అనేది గ్రామ సచివాలయంలోనే సరిగా లేదని ప్రజలు ఫిర్యాదు చేశారని హరీష్ తెలిపారు. మండలస్థాయి అధికారులు కూడా అప్పుడప్పుడూ గ్రామ సచివాలయాలను తనిఖీలు చేసి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని కోరారు. కంప్యూటర్లు, ఫింటర్లు పని చేయలేదని సచివాలయ సిబ్బంది ఆయన దృష్టికి తెచ్చారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కందుల శివానందరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

మాజీ శాసన సభ్యులు, పారిశ్రామిక వేత్త, విద్యా సంస్థల అధినేత కందుల శివానందరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఐటిఐలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ ప్రసాదరావు, సిబ్బంది అమర్నాథరెడ్డి, చంద్రశేఖర్, ప్రభాకర్ నాయుడు, ఉత్తమరెడ్డి, వెంకటరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని సుంకేసుల గ్రామానికి చెందిన వెంకటరెడ్డి(63) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు సిఐ వంశీధర్ తెలిపారు. మృతుడు సోమవారం ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామానికి వెళుతుండగా సబ్‌స్టేషన్ వద్ద మారుతి సుజుకి నాలుగు చక్రాల వాహనం ఢీకొందన్నారు. తీవ్రంగా గాయపడిన వెంకటరెడ్డిని చికిత్స నిమిత్తం కడపలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పేరు మార్పు

నేను అన్సర్ అలీ, తండ్రి పేరు మహమ్మద్ హుస్సేన్. గతములో మహమ్మద్ హుస్సేన్ అన్సర్ అని పిలిచేవారు. తండ్రి పేరు మహమ్మద్ హుస్సేన్. డోర్ నంబరు: 57/30, శాస్త్రీ నగర్, అప్కాయ పల్లి, కడప, వైయస్సార్ కడప జిల్లా. 516003. ఇప్పటి నుంచి నా కొత్త పేరు **అన్సర్ అలీ,**తండ్రి పేరు మహమ్మద్ హుస్సేన్.

పేరు మార్పు

నేను ఫాతిమా, నా భర్త అన్సర్ అలీ. గతంలో అన్సర్ అలీ ఫాతిమా అని పిలిచే వారు. డోర్ నంబర్ 57/30, శాంతినగర్, అక్కయ్య పల్లి, కడప, వైయస్సార్ కడప జిల్లా.516003. ఇప్పటి నుంచి నా కొత్త పేరు ఫాతిమా, భర్త పేరు **అన్సర్ అలీ**గా మార్చుడమైనది.

IN THE COURT OF THE 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KADAPA

O.S.No. 168/2024

Koppolu Chandra. ...Plaintiff

Vs

3) Koppolu Marry, W/o Bandela Rangaiah, aged 42 years, Hindu, R/a. Parotala Colony, Tadipatri Town, Ananthapur District.

4) Kokatam Rama Chandra Reddy, S/o Pullaiah, aged 62 years, Hindu, R/a. Kopparthi Village, Kadapa District.

...Defendants No.3 and 4

సమను-నోటీసు

పై దావాలో మీకు సమన్లు మరియు I.A.No.100/24లో నోటీసులు పంపగా తీసుకొననందున మీరు 24.11.2025 వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల తెలుపుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//

S.MASTHAN VALLI,
M.Com., L.L.B.,
Advocate & Notary,
Kadapa.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

O.S.No. 267/2024

A. Kareemulla, S/o Peeru Saheb@ Peeraiah, 40 years, Dudekula, Private Employee, R/at.D.No. 3/21, B.C.Colony, Gaddamvaripalle Village, Mydukur Mandal, Kadapa (Dst), A.P.

...Plaintiff/Petitioner

Vs

K. Narayana, S/o Papanna, 65 years, Retired Employee, Residing at D.No.19/123, Remeswaram peta, Proddatur, Kadapa District, A.P.

...Defendant/Respondent

SUMMONS TO THE DEFENDANT

Please take Summons that the Hon'ble Court has ordered for summons to the defendant to appear on 12.12.2025 at 10.30 A.M. in the above Court failed to appear by you the matter will be decided ex-parte.

//By Order of the Hon'ble Court//

A. MASTHANAIAH,
A. NAGA RAJESH
Advocates,
PRODDATUR
Cell: 9866927119.

మహారాజశ్రీ 02వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో : కడప

O.S.No. 104/2023

శ్రీమతి ఏనుకోలు సుదేష్ణ,తండ్రి దీనదయాల్, భర్త బండారు ద్వారకనాథ్ స్వరూప్, వయస్సు 27 సంllలు, హిందు డోర్ నెం.7-609-9, చిన్నచౌకు, సరస్వతి విద్యాలయం, శంకరపురం, కడప. ...వాది

Vs

టి.నాగప్రసూన, వయస్సు 43 సంllలు, హిందు, డోర్‌నెం. 15/45, హబీబుల్లా వీధి, కడప సిటీ. ...ప్రతివాది

ప్రతివాదికి సమను

పై కనీన వాది పై కనీన ప్రతివాదిపై పరువు నష్టం కొరకు పై కనీన ప్రతివాదిపై దావాను దాఖలు చేయడం జరిగినది. పై కనీన ప్రతివాది పై రాజశ్రీ కోర్టులో తేది: 26.11.2025న ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలయును. మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకంగా తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ
అడ్వకేట్, కడప.

మహారాజశ్రీ 02వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో : కడప.

I.A.No. 103/2023

O.S.No. 104/2023

శ్రీమతి ఏనుకోలు సుదేష్ణ,తండ్రి దీనదయాల్, భర్త బండారు ద్వారకనాథ్ స్వరూప్, వయస్సు 27 సంllలు, హిందు డోర్ నెం.7-609-9, చిన్నచౌకు, సరస్వతి విద్యాలయం, శంకరపురం, కడప. ...పిటీషనరు/వాది

Vs

టి.నాగప్రసూన, వయస్సు 43 సంllలు, హిందు, డోర్‌నెం. 15/45, హబీబుల్లా వీధి, కడప సిటీ.

...రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్/ ప్రతివాదికి నోటీసు

పై కనీన పిటీషనరు/వాది పై కనీన రెస్పాండెంట్/ప్రతివాది పైన పరువు నష్టం కొరుచు పై కనీన దావాను దాఖలు చేసినారు మరియు ఈ రెస్పాండెంట్/ప్రతివాదికి క్రింద కనీన ఆస్థి జన్తు చేయుటకు ఏవైనా అభ్యంతరములు వున్నచో పై కనీన కోర్టులో 26.11.2025న ఉదయం 10.30 గంటలకు స్వయముగా గాని అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలసినదిగా కోరడమైనది. మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

కడప జిల్లా, చిన్నచౌకు గ్రామం, జయనగర్‌కాలనీలో కనీన ఆర్‌సిసి ఇండ్లు డోర్‌నెం.7/609-6, మరియు 7/609-7, సర్వేనెం. 91/1 మరియు 752/2 ప్లాట్ నెం.588, ఏ.0.04 సెంట్లు. ఇందులో కెనరా బ్యాంక్ కలదు.

హద్దులు : తూర్పు డోర్‌నెం.7/609-5, పడమర: డోర్‌నెం. 7/609-8, ఉత్తరం: లోకనాథ్ స్వరూప్ గారి పోర్షను, దక్షిణం: సరస్వతి కాలేజి.

విస్తీర్ణం: తూర్పు దిశన, ఉత్తరం, దక్షిణం: 42 అడుగులు, పడమర దిశన ఉ:ద: 42 అడుగులు, ఉత్తరం దిశన. తూ:ప: 42 1/2 అడుగులు, దక్షిణం దిశన: తూ:ప: 40 అడుగులు.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ
అడ్వకేట్, కడప.